ప్రజాశక్తి
శుక్రవారం 20 అక్టోబర్ 2023



11,194 మందికి 'జగనన్న చేదోడు'

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వత్తి వ్యాపారులు ఆర్థిక వద్దే లక్ష్యంగా జగనన్న తోడు కింద జిల్లాలో 11,194 కుటుంబాలకు రూ.11.19 కోట్ల లబ్ధి చేకూరిందని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. గురువారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్లో జగన్న చేదోడు జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నిధులు మంజూరు చేశామన్నారు. చేతివత్తుల వారి అభివద్దే లక్ష్యంగా చేపట్టిన ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం లబ్ధి పొందని వారు ఎవరైనా ఉంటే సచివాలయాల వాలంటీర్ల ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కుయ్..కుయ్‌కి సుస్తి..!

◆ నిర్వహణ లేక తలెత్తుతున్న సమస్యలు ◆ సిబ్బందికీ తప్పని వెతలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అపత్కాలంలో వేగంగా చేరుకుని సామాన్యుల ప్రాణాలను నిలిపే 108 వాహనాలకు సుస్తి చేసింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే 2020 జులై నెలలో కొత్త వాహనాలొచ్చాయి. వాటికి సరైన మరమ్మతులు, నిర్వహణ సకాలంలో లేకపోవడంతో వాటికి సుస్తి చేస్తున్నాయి. వాహనాలు తరచూ మరమ్మతులకు గురవడం, కండిషన్ లేకపోవడం వంటివి జరుగుతున్నాయి. దీంతో ఆపత్కాలంలో వేగంగా బాధితుల వద్దకు చేరోవడంలోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. మడకశిరలో నాలుగు రోజులు క్రితం ఒక బాలుడి మృతి చెందిన సమయంలో వాహనం లేకపోవడంతో మృతదేహాన్ని ద్విచక్ర వాహనంలో తరలించే ఘటన చోటు చేసుకుంది. దీంతో 108 వాహనాల నిర్వహణపై సర్వత్రా చర్చ నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిఘా వర్గాల ద్వారా ఈ వాహనాల పనితీరుపై ఆరా తీసినట్టు సమాచారం. అయితే అధికారులేమో అంతా బేష్ అని సర్దిజెప్పే ప్రయత్నం చేస్తుండటం గమనార్హం.

సగానికిపైగా వాహనాల్లో సమస్యలు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 108 వాహనాలు 68 ఉన్నాయి. ఇందులో ఎన్ని కండిషన్ ఉన్నాయి.. ఎన్ని లేవన్న దానిపై అధికారుల్లోనే స్పష్టత లేకుండా ఉంది. అనంతపురం నగరం పరిసరాల్లోనే ఎంజి పెట్రోల్‌బంకు, రాప్తాడు సమీపంలో నిత్యం మరమ్మతులకు గురవుతూ ఈ వాహనాలు కనిపిస్తూనే ఉంటాయి. దాదాపు సగానికిపైగా వాహనాలు కండిషన్‌లో లేనట్టు సమాచారం. కనీసం స్టెఫీ కూడా లేకుండా కొన్ని నడుస్తుండగా, కొన్నింటి రాత్రి సమయాల్లో లైట్లు కూడా పడని పరిస్థితులున్నాయి. ఇంకొన్నింటికి బ్రేకులు కూడా సరిగాపడని దాఖలాలూ ఉన్నాయి. ఉదాహరణ ఇటీవలనే బెళుగుప్ప మండలం గుండ్లపల్లి వద్ద బ్రేకులు పడక వాహనం ఆగివున్న ట్రాక్టరును ఢీ కొట్టింది. గుమ్మగట్ట వద్ద జరిగిన ప్రమాదంలో ఏకంగా 108 వాహన డ్రైవరు ప్రమానాకి గురై చనిపోవడం జరిగింది. తాజాగా కనగానపల్లి మండలంలోనూ ఒక వాహనం ప్రమాదానికి గురైంది. ఇలా తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. దీంతో అటు సిబ్బంది, ఇటు రోగులు అపత్కాలంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.

బాధ్యులు సిబ్బందే...

వాహనాలను వేగంగా నడిపే సమయంలో ఎక్కడైనా చిన్నపాటి ప్రమాదం జరిగినా బాధ్యులు సిబ్బందే అవుతున్నారు. ప్రమాదంలో మరణిస్తే కనీసం ప్రభుత్వం వైపు నుంచి సహాయం కూడా అందని పరిస్థితులు నెలకొన్నాయి. గుమ్మగట్ట ప్రమాదంలో 108 వాహన డ్రైవర్ చనిపోతే ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి ఆర్థిక సహాయం అందలేదు. తోటి సహోద్యోగులే కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇక బెళుగుప్ప వద్ద జరిగిన ప్రమాదంలో డ్రైవర్‌ను బాధ్యుడిని చేసి ఐదు నెలలు వీధుల్లోకి తీసుకోకుండా అది, కారులు నిలిపేశారు. ఇలా ప్రమాదాలకు సిబ్బందినే అధికారులు బాధ్యులే చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. వేతనాలు కూడా సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాలో 280 మంది వరకు 108 వాహన సేవల్లో పాల్గొంటు న్నారు. వీరికి ఇప్పటికీ మూడు మాసాలుగా వేతనాలు అందలేదు.

సిబ్బందికి ప్రభుత్వం భద్రత కల్పించాలి

108 వాహన సేవల్లో పాల్గొనే సిబ్బంది ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలను నిలిపే పనిలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్నారు. అట్టి వారికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం తోడ్పాటును మరింత అందివ్వాల్సి ఉంది. వాహనాల నిర్వహణ సరిగా లేకపోవడంతో వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా ఏదైనా జరిగితే వారినే బాధ్యులు చేస్తుండటం శోచనీయం. ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునే చర్యలు కూడా ప్రభుత్వం వైపు నుంచి లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం 108 వాహనాల మరమ్మతులతోపాటు, సిబ్బంది సమస్యలను పట్టించుకుని పరిష్కరించాలి.

నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు.

ఓపీఎస్‌ను అమలు చేయాల్సిందే

◆ ప్రభుత్వం స్పందించేవరకు పోరాటం
◆ సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఇంతియాజ్
◆ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు ప్రారంభం



పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద రిలేదీక్షల్లో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- పుట్టపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా ఉన్న సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను అమలు చేయాల్సిందే సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ అమలు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక దీక్షలను గేయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ దీక్షలకు సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారానికే సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడిచిన తరువాత అవగాహన లేక ఆ హామీని ఇచ్చామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజలు కూడా అవగాహన లేకుండా పొరపాటున ఓటు వేసాం అంటే వైసిపి ప్రభుత్వం దిగిపోతుందాని ప్రశ్నించారు. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ 1-9-2004 ముందు నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న 11 వేలమంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. జిపిఎస్‌ను తీసుకు రావడం అంటే ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి జిపిఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను తీసుకురావాలన్నారు. యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు, జిహెచ్.బాబు, జిల్లా కార్యదర్శి తహీర్ వలి, శివ శంకర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ నరేష్ కుమార్, నిరవధిక దీక్షలో పాల్గొన్నారు. వీరికి మద్దతుగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీనారాయణ, బాబు, రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, నరసింహప్ప, మహాలింగప్ప, క్రిష్టప్ప, బాబయ్య, మల్లికార్జున, ఖాజా, ఆజం బాషా, ప్రసాద్, యుగంధర్ పాల్గొన్నారు.

వైసిపి సామాజిక బస్సుయాత్ర

◆ 26న శింగనమలలో ప్రారంభం ◆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అక్టోబరు 26వ తేదీ నుంచి సామాజిక బస్సు యాత్రను వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం నాడు అనంతపురం నగరంలోని కెటిఆర్ కన్వెన్షన్ హాలులో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వైసిపి ముఖ్య నేతలతో జగనన్నకు తోడు, సామాజిక బస్సు యాత్రపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ,ఎస్సీ, ఎస్టీలకు వైసిపి అధిక ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. తెలుగుదేశం పార్టీలాగా మాటల్లో కాకుండా చేతుల్లో చూపుతున్న పార్టీ వైసిపి అని పేర్కొన్నారు. సామాజిక బస్సు యాత్రను రాయలసీమ వ్యాప్తంగా ఈనెల 26వ తేదీ నుంచి నవంబర్ 9వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్ర అనంతపురం జిల్లా శింగనమలలో ఈనెల 26వ తేదిన ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేలు, వైసిపి ముఖ్య నేతలతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పండ్ల తోటల రైతుల రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

పండ్లతోటల రైతులపై నిర్లక్ష్యం

◆ ప్రోత్సాహం అందించని ప్రభుత్వాలు
◆ సమస్యలపై ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి
◆ పండ్లతోటల రైతుల సమస్యలపై రాష్ట్ర సదస్సులో నాయకులు

ప్రజాశక్తి-తాడిపత్రి

పండ్ల తోటల సాగు చేసే రైతులకు ఎలాంటి ప్రోత్సహకాలు అందించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నాయని రైతుసంఘం నాయకులు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా తాడిపత్రిలో పండ్ల తోటల రైతుల సమస్యలపై రాష్ట్ర సదస్సును గురువారం నిర్వహించారు. పండ్లతోటల రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు శివారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం, ఎన్టీఆర్, ఏలూరు, తూర్పు గోదావరి, విజయనగరం తదితర 12 జిల్లాల్లో లక్షలాది మంది రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. రాయలసీమ జిల్లాల్లో వీటి సాగు మరింత ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక పండ్ల తోటలను పూర్తిగా విస్మరించిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహాన్ని కూడా ఇవ్వలేదన్నారు. పండ్లతోటలు ఎక్కువగా సాగు అవుతున్న ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను అభివద్ధి చేస్తామని, రైతులు పండించే పండ్లకు నుంచి మార్కెట్ సౌకర్యం కల్పిస్తామనే హామీని ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేదన్నారు. రైతుల్లో ధైర్యం నింపాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రకాల పండ్ల తోటలకు మాత్రమే పంటల బీమా అమలు చేస్తూ ఆచరణలో పండ్ల తోటల రైతులను నిరుత్సాహానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండ్ల తోటల రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

రొద్దం : ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. రొద్దం పొలంలోని బిసి కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్-266/4లో 2.41 ఎకరాల భూమిని కొందరు ఆక్రమించుకొన్నట్లు తెలియడంతో అధికారులు వెళ్లి పరిశీలించారు. ఆక్రమణకు గురైన భూమిలో గురువారం విఆర్ఒలు శ్రీదేవి, అనూష, విఆర్ఎలు అంజి, మూర్తి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేపట్టారు.


ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

ఎపిలో వైద్య ఆరోగ్య రంగం సర్వనాశనం

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ

ఎపిలో వైద్య ఆరోగ్య రంగాన్ని సిఎం జగన్ సర్వ నాశనం చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి విమర్శించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోగుల కనీస అవసరాలు తీర్చడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రయివేటుతో పాటు ప్రభుత్వా సుపత్రులు డబ్బు కోసం జనాలను పీక్కుతింటున్నాయని ఆరోపించారు. మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఆసుపత్రి సిబ్బంది, అంబులెన్స్ నిరాకరించడం అమానవీయం అన్నారు. కుయ్.. కుయ్.. కుయ్.. అని అంబులెన్స్‌లు రోడ్లపై తిరుగుతున్నాయని జగన్ ప్రతి సభలో ఊకదంపుడు ప్రసంగాలు చేస్తుంటారని, అయితే సిఎం చెప్తున్న దానికి చేస్తున్న దానికి పొంతన లేదన్నారు. దీనిపై దర్యాప్తు జరిపించి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమం పేరుతో జగన్ ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు. మడకశిర నియోజక వర్గంలో మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు అంబులెన్స్ లేకపోవడంతో తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో బైక్‌పైనే తీసుకెళ్లారన్నారు. ఇప్పటికీ ప్రభుత్వాసుపత్రుల్లో తగిన పరికరాలు లేవని, వేల కోట్ల బడ్జెట్లు ప్రవేశ పెట్టడం కాదు, ప్రజల కనీస వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలు వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తెలియవని, శాఖపై సరైన అవగాహన లేని వారు కూడా మంత్రులై ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, నాగప్ప, బెల్లం శివశంకర్, షేఫారం శీన, సానిపల్లి శీన, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బికె.పార్థసారథి

ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాక్టికల్ శిక్షణకు చేయూత

కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ

ప్రజాశక్తి-పెనుకొండ

ఆటోమొబైల్, మెకానికల్ విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకోవడానికి కియా ఇండియా మద్దతు ఇస్తుందని సంస్థ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ పేర్కొన్నారు. ఎపిలో విద్య, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగులో భాగంగా కియా ఇండియా అనంతపురం, నంద్యాల జిల్లాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థలకు 8 కార్లను విరాళంగా ప్రకటించామని తెలిపారు. విద్యార్థులు ఆచరణాత్మకంగా నేర్చుకోవడంలో లేదా వారి ప్రాజెక్ట్‌ల కోసం పరిశోధన చేయడంలో ఈ కార్లు ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. సంస్థ ప్రారంభోత్సవ వేడుక గురువారం కియా ఇండియా ప్లాంట్‌లో విశిష్ట అతిథి, కియా ఇండియా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. డోన్, అనంతపురం, తాడిపత్రి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్స్ ప్రసాద్‌రెడ్డి, శ్రీరామ్మూర్తి, శ్రీమంతేసులు, అనంతపురం ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాల అధికారులు, తదితరులు హాజరయ్యారు. కబ్డాంగ్ లీ మాట్లాడుతూ యువతకు విద్య చాలా కీలకమని, వారి పురోగతికి తగిన వనరులను పొందడం చాలా అవసరమని భావించి కార్లు విరాళంగా ఇచ్చామని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ


పెద్దగువ్వులపల్లి గ్రామం మధ్యలో ఉన్న బావి

సబ్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

ప్రజాశక్తి-రొద్దం

సబ్ కలెక్టర్ ఆదేశాలను సైతం మండల అధికారులు పాటించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని పెద్దగువ్వులపల్లి గ్రామంలో వ్యవసాయ బావి ఉంది. గ్రామం మధ్యలో పెద్ద బావి ఉండటంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఈ తరుణంలో 3 నెలల క్రితం మండలంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ గ్రీవెన్స్‌డే నిర్వహించగా వైస్ ఎంపిపి భర్త అంజనరెడ్డి, గ్రామస్తులు ఆ బావి ఫోటోలను తీసుకొచ్చి సమస్యను వివరించారు. స్పందించిన సబ్‌కలెక్టర్ ఆ బావి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని మండల అధికారులను ఆదేశించినా ఆచరణకు నోచుకోకపోవడం గమనార్హం. దీంతో సబ్‌కలెక్టర్ ఆదేశించినా మండల అధికారులు బేఖాతరు చేయడం ఏంటని గ్రామస్తులు మండిపడుతున్నారు.

ఆసుపత్రి భవనాలను వెంటనే పూర్తి చేయాలి

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని వైద్య విధాన పరిషత్‌లో అర్థాంతరంగా నిలిచిపోయిన ఆసుపత్రి భవనాలను వెంటనే పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి డిమాండ్ చేశారు. ఆయన గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆసుపత్రి భవనాలను పరిశీలించారు. తిప్పేస్వామి మాట్లాడుతూ టిడిపి హయాంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించడానికి రూ. 20 కోట్లు మంజూరు చేయగా ఆ పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయన్నారు. 18 మంది వైద్యులు, 60 మంది సిబ్బంది చేత వైద్య విధాన పరిషత్ నడపాలని అప్పుడే తెలియజేసినా ఇప్పటివరకూ ఆ భవనాలను పూర్తి చేయక పోవడం, వైద్యులు, సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించకపోవడం బాధాకరమన్నారు. ఇకనైనా వేగవంతంగా భవన నిర్మాణాలను పూర్తిచేయడంతో పాటు పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మల్లికార్జున, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఇన్‌ఛార్జులు నాగరాజు, కన్నా నాగరాజు, పట్టణ కార్యదర్శి పుల్లయ్యచౌదరి, రంగేగౌడ్, రవికుమార్, హనుమంతగౌడ్, బుడ్డయ్యపాలెం ప్రసాద్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

'బాబుతో నేను' కరపత్రాల పంపిణీ

మండల పరిధిలోని ఉప్పిడిపల్లి, సి.కొడిగేపల్లి గ్రామాల్లో గురువారం గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, బాబుకి మద్దతుగా 'మేము సైతం బాబు కోసం' అంటూ ఇంటింటికీ వెళ్లి 'బాబుతో నేను' కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వైసిపికి చెందిన 5 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా హనుమమం తరెడ్డికి తిప్పేస్వామి టిడిపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, మారుతిరెడ్డి, తిమ్మరాజు, బాధిపాలప్ప, ఎల్లోటి రంగనాథ్, బద్రి, లక్ష్మీపతి, హనుమంతురాయప్ప, శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, లక్కప్ప, లక్ష్మీనారాయణ, ఆనందస్వామి, నరసింహప్ప, శివకుమార్, శ్రీనాథ్, శివలింగయ్యగౌగ్, రత్నమ్మ, గొల్ల నరసింహమూర్తి, గొల్ల హనుమంత రాయప్ప, రామచంద్రప్ప, జయరామిరెడ్డి, మల్లేగౌడ్, రామకృష్ణప్ప, నాగప్ప, అశ్వత్థప్ప, సిఆర్.వెంకటరెడ్డి, నాగప్ప, మూర్తి, గోవిందు, శ్రీనివాసులు, లోకేష్‌రెడ్డి, నారాయణప్ప, మారుతి, నాగభూషణ, కార్యకర్తలు పాల్గొన్నారు.


అర్థాంతరంగా నిలిచిన భవనాలను పరిశీలిస్తున్న గుండుమల తిప్పేస్వామి, తదితరులు

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం : ఎస్ఐ

ప్రజాశక్తి-మడకశిర

రొళ్ల మండలంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ మధు రామచంద్రుడు హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ రొళ్ల మండల పరిధిలోని గ్రామాల్లో మట్కా, జూదం, ఇసుక అక్రమ రవాణా, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతి రోజూ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తామని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండవచ్చని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా ప్రతిరోజూ సిబ్బంది దాడులు చేస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.


ఎస్ఐ మధు రామచంద్రుడు

ఆలయ అభివృద్ధికి విరాళం

బత్తలపల్లి : బత్తలపల్లిలోని వడ్డెర కాలనీలో పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, ఆయన సతీమణి జడ్పీటీసీ కోటి సుధ విరాళం అందజేశారు. గురువారం బత్తలపల్లిలోని కోటి దంపతుల స్వగృహానికి బత్తలపల్లిలోని టీచర్స్ కాలనీలోని వడ్డెర సామాజికవర్గం వారు వెళ్లి ఆలయ అభివృద్ధికి సాయం అందించాలని కోరారు. దీంతో స్పందించిన వారు పదివేల రూపాయల విరాళాన్ని అందజేశారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం

బత్తలపల్లి : రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బత్తలపల్లిలో వైసిపి నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గురువారం తిరుపతి నుంచి అనంతపురానికి రోడ్డు మార్గాన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వస్తున్న విషయం తెలుసుకున్న ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సానే ఉమాదేవి,తో పాటు తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం పెనుగొండ ప్రాంతాల నాయకులు బత్తలపల్లి సమీపాన టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికారు.

బకాయిల సాధనకు ఆక్రందనదీక్షలు

పుట్టపర్తి రూరల్ : ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల సాధనకై శ్రీ సత్య సాయి జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు ఈనెల 20 21వ తేదీలలో చేపట్టిన ఆక్రందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టియు నాయకులు పిలుపునిచ్చారు. ఆర్థిక బకాయిల సాధనకై ఎస్ టి యు ఆధ్వర్యంలో రెండు రోజుల ఆక్రందన దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం పుట్టపర్తి బస్టాండు ఆవరణంలో ఆక్రందన దీక్షల పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కోనంకి చంద్రశేఖర్ ,జిల్లా నాయకులు సంపత్ కుమార్ ,రవిచంద్ర, వెంగమనాయుడు, సి క్రిష్టప్ప, వి. క్రిష్టప్ప, శ్రీనివాసులు, నరసింహమూర్తి, రామచంద్ర రాజు , ఎర్రి స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్థికచేయూత

ధర్మవరం టౌన్ : జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారిలోని ప్రమాద బాధితులకు మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కులను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి గురువారం అందజేశారు. పట్టణానికి చెందిన రామశేషయ్య కుమారుడు అల్లందామోదర్, బత్తలపల్లి మండలం జ్వాలాపురం గ్రామానికి చెందిన దారా శివయ్య ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. దీంతో చిలకం మధుసూదన్‌రెడ్డి అల్లం రామశేషయ్యకి రూ.50వేలు, దారా శివయ్యకు రూ.24,899 విలువ చేసే చెక్కులను అందజేశారు.

సైకిల్ యాత్రకు సంఘీభావం

ముదిగుబ్బ : చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా శ్రీకాకుళం జిల్లా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్రకు టిడిపి ముదిగుబ్బ మండల నాయకులు సంఘీభావం తెలిపారు. సైకిల్‌యాత్ర గురువారం కదిరి నియోజకవర్గ పరిధిలోని, నల్లచెరువు సమీపానికి చేరుకుంది. టిడిపి ముదిగుబ్బ మండల నాయకుడు తుమ్మల నాయుడు, వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలు

హిందూపురం : రూరల్ మండల పరిధిలో ఉన్న బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు బెంగళూరుకు చెందిన ప్రముఖ మొవిడ్ టెక్నలాజి కంపెనీ ప్రతి నిధులతో గురువారం కళాశాలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. మొత్తం 62 మంది విద్యార్థులకు మూడు రౌండ్లలో ఇంటర్వ్యూ లు నిర్వహించి, 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి, నియామక పత్రాలను అందజేశారు. ఎంపిక చేసిన విద్యార్థులకు నెలకు రూ.15వేలు వేతనంగా లభిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ ఎ. రమేశ్ తెలిపారు. విద్యార్థులు చివరి సంవత్సరం చదువుతుండగానే ఇంటర్‌షిప్ లభించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ పి చంద్ర మోహన్, ప్రిన్సిపల్ రమేశ్, విభాగాధిపతి మాధురి, ప్లేస్మెంట్ ఆఫీసర్ తదితరులు అభినందించారు.

పలువురికి ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : ధర్మవరం మండలంలో పలువురికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆర్థికసాయం అందజేశారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయం అందజేశారు. ధర్మవరం మండల గొట్లూరు గ్రామానికి చెందిన మధు అనే విద్యార్థి తన ఉన్నతచదువులు చదవడానికి ఆర్థికంగా వెనుకబడటంతో విద్యార్థికి రూ.10వేలు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని లక్ష్మీ చెన్న కేశవపురానికి చెందిన మెకానిక్ సలీం ప్రమాదంలో గాయపడి కాలుకు సర్జరీ చేయించుకోవడంతో ఆయనకు రూ.10వేలు, ఆర్ యర్రగుంటపల్లికి చెందిన పూజారప్ప అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయనకు రూ.15 వేలు అందజేశారు.

మహారాజశ్రీ కదిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO:18/2020
Between:
పఠాన్ తాజుద్దీన్ ఖాన్ ...వాది
V/S
గూడూరు సౌభాగ్యవతి వగైరాలు ...ప్రతివాదులు

పై దావాలోని 5వ ప్రతివాది, 6వ ప్రతివాది, 7వ ప్రతివాది అయిన (కె.అబుబకర్, దాసరి వెంకట చంద్రశేఖర్, దాసరి వెంకట నాగమణి) 9వ ప్రతివాది (కోల్‌కార్ సికిందర్) 10వ ప్రతివాది (నయాజుద్దీన్) 12వ ప్రతివాది (సద్ద పల్లి జుబేద) అను మీరు 30/10/2023 వ తేదిన పై కోర్టు నందు ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెనని ఉత్తర్వు వేసినారు. మీరు స్వయంగా గానీ, లేదా లాయర్ ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:30/10/2023
స్థలం: కదిరి
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎ.గంగిరెడ్డి, బి.ఎ., బి.ఎల్,
న్యాయవాది, కదిరి

విజృంభిస్తున్న ఇసుకాసురులు



టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పరిగి

మండలంలో ఇసుకాసురులు విజృంభిస్తున్నారు. మండలంలోని కాలువపల్లి శివాలయం వద్ద ఇటీవల ఇసుక డంప్ ఏర్పాటు సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఆ సందర్భంలో ఇసుక అక్రమ తరలింపును అడ్డుకున్న టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా గతంలో సుమారు 700 టిప్పర్లకు పైగా నిల్వ ఉంచిన ఇసుక జేపీ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ యాజమాన్యం అమ్మకాలకు పాల్పడుతున్నా స్థానిక టిడిపి నాయకులు కనీసం నిలుపుదల చర్యలకు పాల్పడక పోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పరిగి మండల వ్యాప్తంగా 14 పంచాయతీలలో ఇప్పటికే జగనన్న ఇళ్లు800 పైగా మంజూరైనట్లు గతంలో మండల అధికారులు వెల్లడించారు. అయినప్పటికీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం తప్ప రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల ఏర్పాటు ప్రారంభం కాకపోవడం వీటి నిర్మాణాలకు ఇసుక అవసరం లేకపోవడం గమనార్హం. దీనిని దృష్టిలో ఉంచుకొని మండలంలో రెండో విడత జగనన్న ఇంటి నిర్మాణాల ఏర్పాటుకు ప్రభుత్వం మొగ్గు చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని వైసిపి నిలబెట్టకోకపోవటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణ పనులను అడ్డంగా ఉంచుకొని పరిగి మండలంలోని జయమంగళీ నది నుండి వేలాది టిప్పర్ల ఇసుకను ఉచిత ఇసుకగా మార్చి జెపి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ యాజమాన్యం తరలిస్తూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఇసుక తరలింపును స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు అడ్డుకున్నప్పటికీ పోలీసులు రెవిన్యూ అధికారుల వలయంలో ఈ అక్రమ తరలింపు జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం డంప్ చేసిన ఈ ఇసుకను లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి లింగారెడ్డి ఈసందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు.

అర్హులందరికీ పట్టాలు ఇచ్చే వరకూ పోరాటం



గుడిసెలు వేసుకున్న స్థలంలో పేదలతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లపట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం కొనసాగుతుందని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం అర్హులుగా గుర్తించి పట్టాలు మంజూరు చేయల్సిన వారి సంఖ్య చిలమత్తూరు లో 179 మంది, కోడూరు లో 100 మంది ఉన్నారని అన్నారు. వీరు కాక 90 రోజుల కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు సుమారు 400 మంది దాకా ఉన్నారని అన్నారు. వీరందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని అనువైన ప్రదేశాల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అందరికి పట్టాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. కేవలం ఒక చోట స్థలాన్ని చూసి ఇస్తామని చెప్పి మభ్య పెట్టడంతో ఒరిగేది ఏమి లేదని అన్నారు. చిత్త శుద్దితో పేదలకు లబ్దిచేకూర్చేలా, మేలు చేకూర్చేలా మంచి ప్రదేశంలో స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు సర్వే నెంబర్ 805 లో గుడిసెలు వేసుకొని ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మీనారాయణ, రామచంద్ర, సదాశివరెడ్డి, చందు, శివ, చరణ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారుల పొట్టకొడుతున్న ఎమ్మెల్యే : చిలకం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరంలో దుస్తుల వ్యాపారుల కడుపుకొట్టాడని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన స్థానిక ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఉన్న పలు దుస్తుల వ్యాపారుస్తులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో మాంగళ్యషాపింగ్ మాల్ ప్రారంభించినప్పటినుండి వ్యాపారాలు జరగక ఇబ్బందులుపడుతున్నామన్నారు. దసరా పండుగ సందర్భంగా వ్యాపారాలు జరుగుతాయని లక్షల రుపాయలు పెట్టుబడి పెట్టామని అయినా వ్యాపారాలు జరగలేదని అన్నారు. ఇలాగైతే తాము బాడుగలు, పనిచేసేవాళ్లకు వేతనాలు కూడా చెల్లించలేమని వాపోయారు. ఈసందర్భంగా చిలకం మాట్లాడుతూ ధర్మవరంలో ఇటీవల కార్పొరేట్ సంస్థ మాంగళ్యషాపింగ్ మాల్ ప్రారంభించాక దుస్తుల వ్యాపారులు నష్టపోతున్నారని అన్నారు. ఈ షాపింగ్‌మాల్‌ను స్వయానా ఎమ్మెల్యే ప్రారంభించి దుస్తుల వ్యాపారుల కడుపుకొట్టాడని విమర్శించారు. వచ్చే ఏడాది దసరాకు ధర్మవరంలో మాంగళ్యషాపింగ్ మాల్ లేకుండా చేసే బాధ్యత తీసుకుంటానని దుస్తుల వ్యాపారులకు చిలకం హామీ ఇచ్చారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న జనసేన నాయకుడు చిలకం

పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి-హిందూపురం

పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పర్యావరణ వేత్తలు అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యావరణ వేత్తలు భాస్కర్ రెడ్డి, ఒపిడిఆర్ శ్రీనివాసులు, గంగిరెడ్డి, ధనాపురం వెంట్రామిరెడ్డి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా గత కొంత కాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా కలప మాఫియా అటవిశాఖ అధికారులతో కలిసి పచ్చని చెట్లను కూల్చివేస్తోందన్నారు. ఈ విషయాన్ని అన్ని అధారాలతో సహా స్థానిక అటవీశాఖ అధికారి నుంచి జిల్లా అటవీశాఖ అధికారి వరకు, స్థానిక తహశీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఏ ఒక్కరు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈనేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించామన్నారు. గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి కలప అక్రమ రవాణ చేసే వారిని అడ్డుకోవడంతో పాటు వాహనాలతో పాటు కలపను అటవీశాఖ అధికారులకు అప్పగిస్తామన్నారు. అప్పటికి వారిపై అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోతే చెట్లను తాము రక్షించుకుంటామన్నారు. ఈ సమావేశంలో పర్యావరణ వేత్తలు ఉమర్ ఫారూఖ్ ఖాన్, జగదీష్, శ్రీధర్, హరిలాల్ నాయక్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పర్యావరణ వేత్తలు

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కొత్తచెరువు

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా కొత్తచెరువు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆయన దుస్తులు పంపిణీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న 25 మంది కార్మికులకు చీరలు ప్యాంటు షర్టులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు బోయరాజు, పెద్దన్న, నరసింహులు, కేశప్ప, సకల సుబ్బరాయుడు, చింతకాయల సుబ్బరాయుడు, సైకిల్‌షాప్ బాబా, నామాల నారాయణ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచకపాలన

గోనుగుంట్ల సూర్యనారాయణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలో నడుస్తోంది ప్రజాస్వామ్యమా లేదా పాలేగాళ్ల రాజ్యమా అని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రశ్నించారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో ఉంచడం చాలా అన్యాయమన్నారు. కేవలం చంద్రబాబుపై కక్షతో సీఎం జగన్ అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబును, ఆయన అనుచరవర్గాలను దెబ్బతీయడానికే సీఎం జగన్ కుట్రపన్నారని ఆరోపించారు. ప్రతిపక్షాల ఓట్లను తొలగించి ఎలాగైనా గెలవాలని వైసీపీ పన్నాగం పడుతోందని విమర్శించారు. ప్రతిపక్షాలు ఎవరు నోరు ఎత్తి మాట్లాడితే వారిపై కేసులు పెడుతున్నారన్నారు. కరెంటుబిల్లులు 8 సార్లు పెంచారని విమర్శించారు. ఇప్పటికైన అధికారులు విధులను నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. వచ్చే ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యేకేతిరెడ్డికి 16శాతం ఓట్లు రావన్నారు. కేతిరెడ్డి ఉదయం లేచినప్పటి నుంచి కబ్జాలు చేయడం పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కబ్జాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామన్నారు.

ధర్మవరం చెరువుకు ఈ ఏడాది నీరు తెస్తే రాజకీయాలు వదిలేస్తా..

స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఈ ఏడాది ధర్మవరం చెరువుకు నీరు తెస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ధర్మవరం నియోజకవర్గంలో ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలపై ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై గోనుగుంట్ల ధ్వజమెత్తారు. కేతిరెడ్డి కుటుంబసభ్యులకు తాడిపత్రి, యల్లనూరు, ధర్మవరం,హైదరాబాద్‌లో ఓట్లు ఉండవచ్చని సామాన్యులకు ఒక చోట కూడా ఓటు హక్కు ఉండకూడదా అని అన్నారు. ఇతర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న వారి ఓట్లు, చదువుకుంటున్న వారి ఓట్లు తొలగిస్తున్నారన్నారు. పట్టణంలో దాదాపు 5వేల ఓట్లు గ్రామాల నుంచి తీసుకొచ్చి చేర్పారన్నారు. ప్రధానంగా ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి గెలవాలనుకుంటున్న కేతిరెడ్డి ఆటలు సాగనివ్వమని, ఎన్ని కుట్రలు పడిన వచ్చే ఎన్నికలలో డిపాజిట్లు కూడా రావని అన్నారు. పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఆయన చేస్తున్న దందాలను త్వరలో పెడతామని హెచ్చరించారు. నియోజకవర్గంలో ప్రైవేటు స్థలాలు కొని ఇబ్బందులుకొని తెచ్చుకోవద్దన్నారు. ఆర్డీవో గతంలో నిజాయితీగా పనిచేశారని, ప్రస్తుతం ఆయన డబ్బులు లేనిదే ఏ పనిచేయడం లేదని ఆరోపించారు. ముదిగుబ్బలో స్టేడియం కోసం స్థలాన్ని కేటాయిస్తే ఆ స్థలాన్ని అమ్మేశారన్నారు. తాడిమర్రి మండలంలో ఎంపీపీ, జెడ్పీటీసీలు స్థలాలను పాట్లు వేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు సుదర్శనరెడ్డి, డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేశ్, దుస్సాక్రిష్ణ, రాప్తాటిరాము, గొట్లూరు చంద్ర, నబీరసూల్, బోడగల గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని వ్యక్తి మృతి

లేపాక్షి : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని కుర్లపల్లి వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. కుర్లపల్లి గ్రామానికి చెందిన భగవంతప్ప(57) వ్యక్తిగత పని నిమిత్తం బైక్‌పై లేపాక్షి వెళ్లి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా మార్గమధ్యలో కుర్లపల్లి వద్ద జాతీయ రహదారిపై తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ ఢీ కొనడంతో తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడి భార్య సుశీలమ్మ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షర్ఫుద్దీన్ తెలిపారు. కాగా కుర్లపల్లి వద్ద జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచి ఆదినారాయణ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు, గ్రామస్తులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని తహశీల్దార్, హైవే అథారిటీ అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

అగ్ని ప్రమాదం... రూ. 50 వేల ఆస్తి నష్టం

ముదిగుబ్బ : మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో రజకునికి చెందిన బంకు దగ్ధం కాగా అందులోని పనిముట్లు, ఖాతాదారులు దుస్తులు బూడిద అయ్యాయి. దీంతో రూ.50 వేలకు పైగా నష్టం వాటిలిలందని బాధితుడు వాపోయాడు. స్థానిక గేటు కొట్టాల సమీపాన పాత ఊరులోకి వెళ్లే రహదారి ప్రక్కన వెంగముని అనే వృద్ధుడు బంకు ఏర్పాటు చేసుకొని దుస్తులు శుభ్రం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో అకస్మాత్తుగా బంకుకు మంటలు వ్యాపించాయి. గమనించిన చుట్టుప్రక్కల వారు ఆర్పడానికి ప్రయత్నించారు. అప్పటికే బంకు,అందులోని దుస్తులు కాలిపోయాయి. జీవనాధారం కోల్పోయిన వృద్ధునికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు, జెసిబితో జెబ్ సిఐ, సిబ్బంది

ఇసుక అక్రమ రవాణాపై సెబ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

ఇసుక అక్రమ రవాణాపై సెబ్ అధికారులు దృష్టిసారించారు. గురువారం మెరుపు దాడులు నిర్వహించి ట్రాక్టర్లు, జెసిబిని సీజ్ చేశారు. 'అభివృద్ధి పనుల మాటున ఇసుక దందా' అనే శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సెబ్ సిఐ సువర్ణలత గురువారం సిబ్బందితో కలిసి పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా జెసిబితో ఇసుకను తవ్వుతుండడంతో జెసిబితో పాటు అప్పటికే ఇసుకను నింపిన మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈసందర్భంగా సెబ్ సిఐ సువర్ణలత మాట్లాడుతు రూరల్ మండలం బేవినహళ్లి సమీపంలో ఉన్నా పెన్నా నది పరివాహక ప్రాంతం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు. దీంతో మూడు ట్రాక్టర్లను, జెసిబిని సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పోలీసు అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయండి

పుట్టపర్తి రూరల్ : శ్రీ సత్య సాయి జిల్లాలో నిర్వహించనున్న పోలీసుల అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో ఈనెల 21 నుండి 31 వ తేదీ వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన చెప్పారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను ఈసందర్భంగా ఆయన వెల్లడించారు. 21న అమరవీరుల సంస్మరణ దినం, స్మృతి పరేడ్, పోలీసు అమరులకు నివాళులు, శ్రద్ధాంజలి, 21 న స్థానిక పోలీసు అమర వీరుల స్థూపమ్ వద్ద జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం నిర్వహణ ఉంటుంది. 22 నుండి 30 వరకు పోలీసు అమరుల గ్రామాల సందర్శన, అమరుల సేవలను వివరించడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 24 నుండి 27 వరకు పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై జిల్లావ్యాప్తంగా చర్చావేదికలు, వక్తృత్వపు పోటీలు నిర్వహించనున్నారు. 26న పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే చిత్రాల ప్రదర్శనలు జిల్లా వ్యాప్తంగా సినిమా హాళ్లలో, స్థానిక కేబుల్ టీవీలలో ప్రదర్శించనున్నారు. ఈనెల 26 నుండి 27 వరకు ఓపెన్ హౌస్ లు నిర్వహణ ఉంటుంది. 28 న జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు తమ పరిధుల్లో వైద్యశిబిరాలు, రక్తదానాల కార్యక్రమాలు నిర్వహించి సామాజిక సేవను చాటనున్నారు. 28 నుండి 30 వరకు పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు ఉంటాయి. 29 న పోలీసుల త్యాగాలపై సెమినార్లు,ఉపన్యాసాలు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 30 న పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక సాధకులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. 31 న జిల్లా వ్యాప్తంగా సమైక్యతా దినం పాటించనున్నారు.

నేడు కలెక్టరేట్‌లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్

పుట్టపర్తి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగుల కోసం శుక్రవారం కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఎంప్లాయ్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు వారికి సంబంధించిన, ఉద్యోగపరంగా ఎదుర్కొంటున్న ఏమైనా సమస్యలు ఉంటే ఈ గ్రీవెన్స్‌లో దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. దరఖాస్తు చేయడానికి ఉద్యోగి గుర్తింపు నెంబర్ తో ఈ గ్రీవెన్స్ కు హాజరు కావాలన్నారు.ఉద్యోగుల సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ఉన్నత అధికారులకు పరిష్కారం కోసం నివేదించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు.

బహుజనుల రాజ్యాధికారం బిఎస్‌పితోనే సాధ్యం

హిందూపురం : బహుజనుల రాజ్యాధికారం బిఎస్‌పితోనే సాధ్యం అవుతుందని బిఎస్పి రాష్ట్ర నాయకులు శ్రీరాములు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో కమిటీ అధ్యక్షులు దాసరి ఈశ్వరయ్య అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీరాములతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి హరికుమార్, నియోజకవర్గం ఇన్‌ఛార్జి చౌళూరు రామాంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు నాజీమ్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతు అధికార ప్రతిపక్షాలు రాష్ట్రానికి చేస్తున్న అన్యాయం గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బరాయప్ప, ఎంఎల్. నారాయణ, చిరంజీవి, చంద్రశేఖర్, మోతుకపల్లి కృష్ణప్ప, మౌలాలి, ప్రసాద్, బండారు లక్ష్మీనారాయణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బిఎస్‌పి నాయకులు


లావణ్య, లోకేష్‌లకు ఆర్థిక సాయం అందజేస్తున్న ముత్యాలప్ప

ఆర్థికసాయం అందజేత


కనగానపల్లి : కొద్ది రోజుల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామానికి చెందిన లావణ్య, లోకేష్ తల్లిదండ్రులను కోల్పోయారు. లావణ్య(7వ తరగతి), లోకేష్ (8వ తరగతి) చదువుతున్నారు. వీరి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సహాయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ గడ్డం ముత్యాలప్ప గురువారం మామిళ్లపల్లి వెళ్లి వారికి రూ. 10వేల చెక్కు అందజేశారు. ముత్యాలప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమవంతుగా ఆర్థికసాయం అందజేశామని, దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు జెసిపి అధ్యక్షులు ఓబులేసు, సుగమంచి శ్రీనివాసులు, నాగప్ప, కేశన్న, మారుతి పాల్గొన్నారు.

21న కాంగ్రెస్ పార్టీ సమావేశం

గోరంట్ల : ఈ నెల 21వ తేదీ కదిరి పట్టణంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి మండల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి కుల గణన వెంటనే చేపట్టాలనే నినాదంతో చేపట్టనున్న సమావేశానికి ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పలరాజు తులసి రెడ్డి, జంగా గౌతమ్, ఉమ్మడి అనంతపురం జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ కన్వీనర్లు హాజరవుతా రన్నారు.


మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం

గోరంట్ల రూరల్ : ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న మంత్రి, వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసిపి జిల్లా ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకరరెడ్డి గోరంట్లలో పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. వారితో పాటు మండల అగ్రి అడ్వైజరీ కమిటీ మెంబర్ పాటూరి లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి (బాబు), తదితరులు ఉన్నారు.


మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్లలో భక్త కనకదాసు విగ్రహావిష్కరణ

గోరంట్ల : పట్టణంలోని హిందూపురం రోడ్డులో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ఆవిష్కరించారు. ముందుగా కురుబ కులస్తులు, మహిళలు పట్టణంలో చౌడేశ్వరి దేవాలయం నుంచి జ్యోతులు ఎత్తుకొని డ్రమ్స్ వాయిస్తూ ఊరేగింపుగా విగ్రహావిష్కరణ వద్దకు చేరుకొన్నారు. పార్థసారథి మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు గుమ్మయగారిపల్లికి చెందిన నారాయణస్వామి స్థలం ఇవ్వడం పట్ల అభినందించారు. కురుబ కులస్తులు ఐకమత్యంగా ఉండి ఆర్థికంగా, రాజకీయంగా, విద్యపరంగా రాణించాలని సూచించారు. హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం వేదిక వద్ద కురుబ కులస్తులు పార్థసారథిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సామకోటి ఆదినారాయణ, జయరాం, మల్లికార్జున, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కురుబ సంఘం నాయకులు

చంద్రబాబు హయాంలోనే పెనుకొండ అభివృద్ధి

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ

వెనుకబడిన పెనుకొండ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. మండల పరిధిలోని కురుబవాండ్లపల్లి గ్రామంలో గురువారం 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, మహిళలు పార్థసారథికి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన తెలుగుతమ్ముళ్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి 'బాబుతో నేను' కరపత్రాలు పంపిణీ చేశారు. పార్థసారథి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కియా


'బాబుతో నేను' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈరన్న

పరిశ్రమ రావడంతో భూముల ధరలు పెరగడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక కియా అనుబంధ పరిశ్రమలు జె ట్యాక్స్‌లు, ఎమ్మెల్యే శంకరనారాయణ ట్యాక్స్‌లకు భయపడి ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. తిరిగి ఈ ప్రాంతానికి పరిశ్రమలు రావాలన్నా, భూముల ధరలు పెరగాలన్నా చంద్రబాబు సిఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కురుబ కృష్ణమూర్తి, చిన్నవెంకటరాముడు, కేశవయ్య, రొద్దం నర్సింహులు, చిన్నప్పయ్య, సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ, శ్రీనివాసులు, రామాంజనేయులు, చిన్న పోతన్న, ప్రసాద్, పోతన్న, పూజారి నాగరాజు, శేఖర్, లింగేష్, భూతప్ప, నాగేంద్ర, గాంధీ, బోయ నాగరాజు, సిద్దయ్య, సిద్ధలింగప్ప, రవిశంకర్, లక్ష్మీనారాయణరెడ్డి, బాబుల్‌రెడ్డి, ఆదిశేష, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు: మాజీ ఎమ్మెల్యే ఈరన్న

మడకశిర రూరల్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప,


'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న బికె పార్థసారథి

మాజీ ఎమ్మెల్యే ఈరన్న తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా గురువారం మండల పరిధిలోని వైబి.హళ్లి గ్రామంలో ఈరన్న ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు 'బాబు కోసం మేము సైతం' అంటూ సామూహిక రిలే నిరాహార దీక్ష చేపట్టగా నిమ్మల కిష్టప్ప సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును వైసిపి నాయకులే బాహాటంగా ఖండిస్తున్నారన్నారు. సిఎం జగన్‌కు దమ్ముంటే చంద్రబాబు ఏ తప్పు చేశారో నిరూపించాలని సవాల్ విసిరారు. అనంతరం మాజీ జడ్పిటిసి కరుణాకర్‌రెడ్డి, అతడి అనుచరులు 20 కుటుంబాలు టిడిపిలో చేరగా వారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పాండురంగప్ప, అశ్వత్థమప్ప, అరుణ ఆదినారాయణ, ప్రకాష్, రామాంజనేయులు, ఉగ్రనరసింహా, రాజగోపాల్, పత్తికుంట జయసింహా, వీరకేతరాయ, ఈశ్వరప్ప, క్రిష్టప్ప, రమేష్, పత్తికుంట నరేష్, రామాంజప్ప, మూర్తినాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, కరియన్న, శ్రీనివాసులు, సిద్ధగిరి మైలారి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు

'బాబుతో నేను'లో పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విమర్శించారు. పట్టణంలోని 29వ వార్డులో గురువారం నిర్వహించిన బాబుతోనేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. స్థానిక 29వ వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని, ఈ సమస్యలు ఎమ్మెల్యే కేతిరెడ్డికి పట్టవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, పురుషోత్తంగౌడ్, పరిశేసుధాకర్, అంబటి సనత్, నాగూర్ హుస్సేన్, బోయ రవిచంద్ర, రాంపురంశీన, గంగారపురవి, కేశగాళ్ళశీన, చీమలరామాంజి, గిరక నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


29వ వార్డులో 'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్


సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు సిసి శ్రీధర్

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

గుడిబండ : ప్రభుత్వం మహిళల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని వెలుగు సిసి శ్రీధర్ తెలిపారు. గుడిబండలో గురువారం వెలుగు అధికారులు మహిళలతో సమావేశం నిర్వహించారు. సిసి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆటోలు కొనుగోలు చేయడానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలనే ఉద్దేశంతో సిఎం జగన్ మహిళా సంఘాల్లో ఉన్న అర్హులైన మహిళల కోసం ఆటోలు కొనుగోలు చేసి వారికి డ్రైవింగ్‌లో శిక్షణ ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చర్యలు చేపడుతోందన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేత

రొద్దం : దసరా పండుగ సందర్భంగా మేజర్ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్యం వర్కర్లు, స్వీపర్లు మొత్తం 12 మందికి గురువారం యూనిఫారం దుస్తులు, సబ్బులు, ఆయిల్, పేస్టు, మహిళలకు చీరలను సర్పంచి రూప, ఎంపిపి చంద్రశేఖర్ పంపిణీ చేశారు. సర్పంచి, ఎంపిపి మాట్లాడుతూ ఏటా దసరాకు ఆనవాయితీగా వర్కర్లకు 2 జతలు దుస్తులు, 1 డజను శానిటేషన్ సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.


పారిశుధ్యం కార్మికులకు దుస్తులు అందజేస్తున్న సర్పంచి, ఎంపిపి

వైసిపి పాలనలో ప్రజల చెంతకే వైద్యం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

వైసిపి పాలనలో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని వానవోలు జడ్పి హైస్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరంలో 550 మందికి పైగా చికిత్స చేసి మందులు, అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, సర్పంచి శ్రీరాములు, ఉపసర్పంచి బుల్లెట్ బాబు, సింగిల్‌విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, వైసిపి నాయకులు ఉగ్రంపల్లి శ్రీనివాసులు, ఎంపిటిసి హరి, భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వానవోలులో వైద్య శిబిరంలో చికిత్స చేస్తున్న డాక్టర్

లేపాక్షి : మండలం పరిధిలోని పులమతి గ్రామంలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 530 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 14మందిని మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి పంపించారు. గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించి సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుదర్శన్‌బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, ఇఒఆర్‌డి శివన్న, వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి, సెక్రటరీ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందగలుగుతుందని ఎంపీపీ బగ్గిరి త్రివేణిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని డీ.చెర్లోపల్లి విలేజ్ క్లినిక్ లో సర్పంచులు గుజ్జల రమాదేవి, ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ గంగిరెడ్డి, ఇఒఆర్‌డి దివాకర్ తదితరులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, సిఎచ్‌ఓ శారద, గుజ్జల ముసలప్ప,గుజ్జల నారాయణస్వామి,వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పులమతిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో నిర్వహిస్తున్న దృశ్యం

బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ నాగిరెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

గోరంట్ల తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి సేవలు మరువలేనివని తపాలా సిబ్బంది పేర్కొన్నారు. ఆయన బదిలీపై యాడికి పోస్టుమాస్టర్‌గా వెళ్లడంతో గురువారం ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఆయన వినియోగదారులకు మెరుగైన సేవలు అందించారని, సిబ్బందికి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది, బిపిఎంలు, పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.


నాగిరెడ్డిని సన్మానిస్తున్న తపాలా శాఖ సిబ్బంది